# మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభలు

ఈ ఆధునిక ప్రపంచంలో మతమౌఢ్యానికి తావులేదు.

- కేవలం హిందూత్వ భావజాలంతోనే ఎదిగిన పార్టీ ఇప్పుడు మన దేశాన్ని ఏలుతోంది.

రైతే దేశానికి వెన్నెముక.

- గత ఇరవై సంవత్సరాలలో లక్షలాది మంది రైతులు అప్పుల బాధ పడలేక ఆత్మహత్య చేసుకొన్నారు.

అందరికీ విద్య, వైద్యం అనేవి మా ప్రభుత్వ లక్ష్యాలు.

- హేతుబద్ధీకరణ పేరుతో దేశంలో లక్షకు పైగా స్కూళ్ళు మూత పడనున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో భర్తీ కాని వైద్యుల పోస్టులు వేలల్లో ఉన్నాయి.

మొక్కలు నాటుదాం, మన పర్యావరణాన్ని రక్షించుకొందాం.

- తమ ఆవాసాలైన అడవులలో మైనింగ్ కార్యకలాపాలను అడ్డుకొన్న ఆదివాసీలపై పోలీసుల కాల్పులు.

అందరికీ ఉపాధి మాతోనే సాధ్యం.

- ఎన్నో ఏళ్ళుగా ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా సేవలిందిస్తున్న వారికి ఉద్వాసన.

మహిళలపై జరిగే దాడులను అరికట్టడానికి కఠినమైన చట్టాలను తీసుకొస్తాం.

- నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం, నిర్భయ ఘటన జరిగిన ఒక్క 2012 సంవత్సరంలోనే 1574 మంది దళిత మహిళలు అత్యాచారానికి గురయ్యారు.

గత ఇరవై ఏళ్ళలో భారతదేశం యొక్క జి.డి.పి. అనూహ్యంగా పెరిగింది.

- దేశంలో ఇప్పటికీ 80 మిలియన్‌ల ప్రజలు రోజుకి ఇరవై రూపాయల కంటె తక్కువ మొత్తంలోనే జీవిస్తున్నారు.

దళితులు అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందారు.

- దళితులకు వారి దామాషాను మించిన ప్రాతినిధ్యం ఉన్నది ఒకే ఒక్క రంగం, అది ప్రభుత్వ పారిశుద్ధ్య రంగం.

చట్టం ముందు అందరూ సమానులే.

- మోడీ, జయలలిత, సల్మాన్‌ఖాన్...

చుండూరు, వాకపల్లి బాధితులు, ఎర్రచందనం కూలీలు, వికారుద్దీన్....

ప్రజల కోసమే ఈ అభివృద్ధి.

- స్మార్ట్ సిటీలు, ఎస్.ఇ.జెడ్‌లు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, థర్మల్ ప్లాంట్లు, న్యూక్లియర్ ప్లాంట్లు, పనికి రాని ప్రాజెక్టులు... ఎవరి అభివృద్ధికి?

ఇలా చెప్పకుంటూ పోతే ఎన్నైనా చెప్పకోవచ్చు. ఈరోజు మనం అనేక వైరుధ్యాల మధ్య బ్రతుకుతున్నాం. వీటిని అర్థం చేసుకోవడానికి మనం ప్రయత్నిస్తే కొన్ని విషయాలు చాలా ఖచ్చితంగా మన దృష్టిలోకొస్తాయి. "ప్రతి మనిషికీ ఒకే విలువ అనే సమానత్వ భావన మన సమాజంలో మచ్చుకైనా లేదు. కొంత మంది ఎదగాలంటే కొంతమందిని కొట్టాలి. కొందరు బాగుపడాలంటే కొందరు నాశనమైపోవాలి" అయితే ఈ భావనలు ఒక ప్రజాస్వామిక, నాగరిక సమాజానికి ఏమాత్రమూ మంచివి కావని చరిత్ర చాలా సార్లు ఋజువు చేసింది.

ఇటువంటి దుర్మార్గపు భావనల డొల్లతనాన్ని ఎండగట్టడంలోనూ, నష్టపోతున్న, దెబ్బతింటోన్న ప్రజాసమూహాలకు బాసటగా ఉండి వారి మనుగడకు కృషి చేయడం లోనూ హక్కుల ఉద్యమాలది చాలా కీలకమైన పాత్ర.

హక్కుల ఉద్యమాల గురించి అవగాహన పెంచుకొనేందుకూ, మాకృషిలో పాలు పంచుకొనేందుకూ, మా జిల్లా మహాసభలలో పాల్గొనాల్సిందిగా మిమ్మల్నందరినీ ఆహ్వానిస్తున్నాము.

**మానవ హక్కులవేదిక**

తూర్పుగోదావరి జిల్లా

## కార్యక్రమం

| | | |
|---|---|---|
| **ఎప్పుడు** | - | జూలై 18, శనివారం, ఉదయం 10 గం॥లకు |
| **ఎక్కడ** | - | ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ బిల్డింగ్,<br>ఈదరపల్లి వంతెన దిగువ, అమలాపురం |
| **వక్తలు** | - | **రాజ్యము - మతము (ఆడియో)**<br>కె. బాలగోపాల్ |
| | | **హక్కుల ఉద్యమ చరిత్ర**<br>ఎ. చంద్రశేఖర్,<br>ఉభయ రాష్ట్రాల ఉపాధ్యక్షులు, మానవ హక్కుల వేదిక |
| | | **రెండు క్రొత్త రాష్ట్రాలు - అభివృద్ధి నమూనా**<br>వి.ఎస్. కృష్ణ,<br>ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి, మానవ హక్కుల వేదిక |

ప్రచురణ : **నామాడి శ్రీధర్** 9396 80 70 70

**యేడిద రాజేష్** 9966631796